జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## వరంగల్
హనుమకొండ | మహబూబాబాద్ | జయశంకర్ భూపాలపల్లి | ములుగు | జనగాం
సోమవారం 10,మార్చి, 2025 www.prajajyothinews.com పేజీలు : 10

## మహిళా హక్కుల సాధన కోసమే ప్రపంచ మహిళా దినోత్సవం

- మహిళలు అన్ని రంగాలలో రాణించడానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట
- మహిళలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి
- వివిధ ఆటల పోటీలలో గెలుపొందిన మహిళ ఉద్యోగులకు బహుమతుల ప్రధానం
- అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన మహిళా ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు అందజేత
- రాష్ట్ర పంచాయతీరాజ్, స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క

2





# నీటి ఎద్దడి లేకుండా చర్యలు చేపట్టండి

## మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

- వేసవికాలంలో ప్రజలకు నీటిని సరఫరా చేయాలి..!
- సాగునీరు, తాగునీరుకు ఇబ్బంది రావద్దు
- వరంగల్ ఇంచార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశం



**హనుమకొండ జిల్లా ప్రతినిధి మార్చి 9 ప్రజా జ్యోతి న్యూస్**

వచ్చే వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని ఉమ్మడి వరంగల్ జిల్లాలో సాగునీరు తాగునీరుకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని వరంగల్ జిల్లా ఇంచార్జ్ మంత్రి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ఆదివారం రాత్రి తన నివాసంలో వరంగల్ జిల్లా మంత్రి కొండ సురేఖ, ముఖ్యమంత్రి సలహా దారులు వేం నరేందర్ రెడ్డి తో కలిసి ఉమ్మడి వరంగల్ జిల్లా పార్లమెంటు సభ్యులు, శాసనసభ్యులు,ఇతర ప్రజాప్రతినిధులు,కలెక్టర్ లతో మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా ప్రతినిధుల సలహాలు తీసుకోని వ్యవసాయానికి త్రాగునీరుకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలి. ఇరిగేషన్ కు సంబంధించి సోమవారం నాడు నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దగ్గర సమావేశం ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో మరింత వేగం పెంచాలని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జిల్లా కలెక్టర్లనుఆదేశించారు. ఎలాంటి అక్రమాలకు తావు లేకుండా పారదర్శకంగా యుద్ధ ప్రతిపాదికన లబ్ధిదారులను ఎంపిక చేసి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రక్రియ వేగవంతం చేయాలన్నారు. రెండు, మూడు రోజుల్లో లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. ఇందిరమ్మ పాలనలో పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి ఇవ్వడమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. ప్రభుత్వ ఆలోచనల ప్రకారం కలెక్టర్లు పనిచేయాలి. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో కలెక్టర్లు మరింత క్రియాశీలకంగా వ్యవహరించా లి. ఇందిరమ్మ ఇండ్ల పథకం పై కలెక్టర్లకు ఏమైనా సందేహాలు ఉంటే నేరుగా తనను సంప్రదించాలి. కాలయాపన చేయకూడదు. లబ్ధిదారుల ఎంపికలో స్థానిక శాసన సభ్యుల అభిప్రాయాలను కూడా పరిగణనలోకి తీసుకొని కలెక్టర్ లే తుది నిర్ణయం తీసుకోవాలి. ఎంపికలో నిరు పేదలకు అత్యంత ప్రాధాన్యత నివ్వాలి,నిర్మాణం పూర్తి అయిన 2 బి హెచ్ కే ఇండ్ల కు లబ్ధిదారులను ఎంపిక చేయాలి. అసంపూర్తిగా ఉన్న వాటిని కాంట్రాక్టర్లు పూర్తి చేయని పక్షంలో లబ్ధిదారులే పూర్తి చేసుకునేలా చర్యలు తీసుకోవాలి. వచ్చే వేసవిని దృష్టిలో పెట్టుకొని సాగునీరు, త్రాగునీరుకు ఎలాంటి కొరత లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి. వరంగల్ జిల్లాలోని ఎయిర్ పోర్ట్, ఔటర్ రింగ్ రోడ్డు, ఇన్నర్ రింగురోడ్డు కు భూసేకరణ ను వేగవంతం చేయాలని మంత్రి పొంగులేటి ఆదేశించారు. ఈ సమావేశంలో పార్లమెంట్ సభ్యులు బలరాం నాయక్, కడియం కావ్య, శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి , కడియం శ్రీహరి, మురళి నాయక్, రామచంద్రనాయక్, రేవూరి ప్రకాష్ రెడ్డి, గండ్ర సత్యనారాయణ వరంగల్ మేయర్ గుండు సుధారాణి, ఉమ్మడి వరంగల్ జిల్లా కలెక్టర్లు పాల్గొన్నారు.



## ఎస్సీ వర్గీకరణ జాయింట్ యాక్షన్ కమిటీ జిల్లా అధ్యక్షునిగా 'పాముల రమేష్'



**దామెర, మార్చి 9 (ప్రజాజ్యోతి):** ఎస్సీ వర్గీకరణ జాయింట్ యాక్షన్ కమిటీ జిల్లా అధ్యక్షునిగా పాముల రమేష్ ను నియమిస్తూ నియమించారు. ఈ మేరకు చైర్మన్ పులిగిల్ల బాలయ్య, రాష్ట్ర వైస్ చైర్మన్ నత్తి కోర్నెల్ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నూతనంగా నియమితుడైన రమేష్ మాట్లాడుతూ.. తన నియామకానికి సహకరించిన చైర్మన్ బాలయ్య, రాష్ట్ర వైస్ చైర్మన్ కోర్నెల్ లకు కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకంతో ఈ పదవి ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ ఎస్సీ వర్గీకరణ కోసం మనస్ఫూర్తిగా పనిచేస్తానని హామీ ఇచ్చారు. 29

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**గణపురం ప్రజాజ్యోతి మర్చి 09(ప్రజాజ్యోతి):**
గణపురం మండలం చెల్పూర్ మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో 11కేవీ ఫీడర్ లో విద్యుత్ లైన్ మరమత్తులు చెట్ల కొమ్మలు తొలగించే కార్యక్రమం జరుగుతున్నాయి, కావున ఉదయం 09:00 గంటల నుండి మధ్యానం 12:00 గంటల వరకు విద్యుత్ అంతరాయం జరుగును, కావున అట్టి ఫిడర్ పరిదిలోని విద్యుత్ వినియోగ దారులు సహకరించగలరని ఏఇ వెంకటరమణ కోరారు.

## రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేసిన మండల ప్రజలకు కృతజ్ఞతలు

**- జక్కుల అనిల్ యాదవ్ యూత్ కాంగ్రెస్ మండల ప్రెసిడెంట్**



**భీమదేవులపల్లి మార్చి 9 ప్రజా జ్యోతి :** రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేసిన మండల ప్రజలకు కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు జక్కుల అనిల్ యాదవ్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఆదివారం సందర్భంగా మండల యూత్ అధ్యక్షులు జక్కుల అనిల్ యాదవ్ మాట్లాడుతూ మండలంలోని ప్రజా గ్రంధాలయంలో నిర్వహించిన రక్తదాన శిబిరానికి సహకరించిన రెడ్ క్రాస్ సొసైటీ, ఎన్ఎస్ఎస్ పర్యవేక్షణలో, యూత్ కాంగ్రెస్ ఎన్ ఎస్ యు ఐ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన మండల ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు, ఇలాంటి సోషల్ యాక్టివిటీస్ చేయడంలో భీమదేవరపల్లి మండల ప్రజలు ఎప్పుడు సిద్ధంగా ఉంటారు వారికి నా ప్రత్యేక ధన్యవాదాలు, ఇట్టి కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ స్టాప్ డాక్టర్ కిషన్ రావు, శ్రీనివాస్ ఎన్ఎస్ఎస్ ఇంచార్జ్ సౌమ్య , కొత్తకొండ దేవస్థాన మాజీ చైర్మన్ చంద్రశేఖర్ గుప్తా, ఘన బోయిన శ్రీకాంత్, గజ్జల రమేష్, బొల్లంపల్లి రమేష్, అనిల్, తాళ్ల అరవింద్, వల్లపు మహేందర్ ప్రశాంత్ నితిన్, తాయారు తదితరులు పాల్గొన్నారు. 27

## పిడిఎస్ బియ్యం పట్టివేత..

**హనుమకొండ జిల్లా ప్రతినిధి, మార్చి 9 (ప్రజాజ్యోతి):** అక్రమంగా పిడిఎస్ బియ్యం నిలువ చేశారనే పక్కా సమాచారంతో టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ రంజిత్ మరియు పోలీసుల బృందం దాడులు నిర్వహించారు. కేయుసి పోలీస్ స్టేషన్ పరిధిలో మాలోతు రమాదేవి, మాలోతు రవి సుమారు 40 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం నిలువ చేశారనే విశ్వసనీయ సమాచారం మేరకు దాడులు నిర్వహించారు. మొత్తం రూ. 1,00,000/- విలువైన 40 క్వింటాళ్ల బియ్యం పట్టుకున్నారు. మాలోతు రమాదేవి, మరియు మాలోతు రవి వి రిరువురి నిందితులను మరియు పట్టుబడిన బియ్యం కేయుసి పోలీసులకు అప్పగించారు.



# మహిళా హక్కుల సాధన కోసమే ప్రపంచ మహిళా దినోత్సవం



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజా జ్యోతి):** రాష్ట్ర ప్రభుత్వం మహిళలు అన్ని రంగాలలో రాణించేలా పలురకాల పథకాలు ప్రవేశ పెడుతుందని,ప్రభుత్వం ప్రవేశపెడుతున్నపథకాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని పంచాయతీ రాజ్,స్త్రీ,శిశు సంక్షేమశాఖల మంత్రి సీతక్క అన్నారు. ఆదివారం ములుగు జిల్లా కలెక్టరేట్ సమావేశ హాల్ లో పంచాయతీరాజ్, స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క,జిల్లాకలెక్టర్ దివాకర ఐటిడిఏ పిఓ చిత్రామిశ్రా, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవిచందర్,అదనపు కలెక్టర్ సంపత్ రావులతో కలసి జ్యోతి ప్రజ్వలన చేసి అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ప్రారంభోత్సవం చేశారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని జిల్లా కేంద్రంలో మార్చి 5,6తేదీల్లో జిల్లా మహిళా ఉద్యోగులకు జిల్లా కేంద్రంలోని గిరిజన భవన్ లో 16 రకాల క్రీడా పోటీలను నిర్వహించగా విజేతలకు మంత్రి సీతక్క చేతులమీదుగా బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ..ప్రపంచంలో మహిళ లేనిదే లోకం లేదని, మహిళలతోనే ప్రపంచం ఉందన్నారు. రాష్ట్రంలోని మహిళలకు అన్నిరంగాలలో ప్రాధాన్యత ఇవ్వడానికి సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ చూస్తున్నారని, మహిళల హక్కుల సాధన కోసం నిర్ణయాలు తీసుకుంటున్నారని తెలిపారు. కష్టాలలో ఉన్న మహిళా కుటుంబాలను ఆదుకోవడానికి సిఎం పలు నిర్ణయాలు తీసుకున్నారని, మహిళలను అన్నిరంగాల్లో రాణించేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఆర్టీసీ బస్సులు ఉచిత ప్రయాణంతో పాటు, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, మహిళలు ఆర్థికంగా ఎదగడానికి ఇందిరమ్మ మహిళక్యాంటీన్ ఏర్పాటు చేయడంతో పాటు పెట్రోల్ పంపు,రైస్ మిల్లులు, సోలార్ పవర్ తయారీ, ఆర్టీసీ బస్సులతో పాటు పలు రంగాల్లో అభివృద్ధి చెందడానికి ఆర్థిక సాయం చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలలో పురుషులతో సమానంగా మహిళలకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో ఇప్పటికే 37 శాతం మహిళలకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరిగిందని,మగ బిడ్డతో సమానంగా ఆడబిడ్డకు హక్కులు కల్పించేవిధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. మహిళా సంఘాలకు ఎక్కడ లేనివిధంగా 21 వేల 635 కోట్లరూపాయలతో మహిళా సంఘాల గ్రూపులకు నిధులు కేటాయించి పలు పథకాలలో భాగస్వామ్యం చేశామని,డ్వాక్రా గ్రూప్ మహిళలు ప్రతి నెల 5 లక్షల రూపాయల ఆదాయం పొందే విధంగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర మాట్లాడుతూ.. మహిళల పాత్ర చాలా ముఖ్యమైందని,ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేస్తుందని,మహిళలు విద్య, ఉపాధి రంగాల్లో ముందు ఉన్నారని,సమానత్వం, మహిళా సాధికారత, సాధించాలని కోరారు. మహిళల సమాన హక్కులను కల్పించడం జరిగిందన్నారు. సామాజిక, సాంకేతికరంగాల్లో పురోగతిని ప్రోత్సహించాలని,విద్య, ఉపాధి వంటి రంగాల్లో మహిళలకు సమాన అవకాశాలు కల్పించడం ద్వారా మహిళలు ముందుంటారని,ఆరోగ్య సంరక్షణ,ఆర్థిక స్వావలంబన తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. ఒక మహిళ విజయవంతురాలు అయితే కుటుంబంతో పాటు సమాజానికి ఎంతో ఉపయోగపడుతుందని, మహిళల మేధాశక్తి చాలా గొప్పదన్నారు. సమాజంలో మహిళలకు సమాన అవకాశాలు కల్పించడం చాలా ముఖ్యమని వారిని అన్నిరంగాలలో పురోగమించేలా చేయడమే ప్రభుత్వ సంకల్పమన్నారు. ఐటిడిఏ పిఓ చిత్రామిశ్రా మాట్లాడుతూ..జిల్లా మంత్రి తోపాటు మేమందరం మహిళలు శక్తివంతంగా ఆత్మస్థైర్యంతో ముందుకు వెళ్తున్నామని,అన్ని రంగాల్లో మహిళలు పురుషులతో పాటు సమాన పనిచేసి జిల్లాను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడానికి తమవంతు కృషి చేస్తానని అన్నారు. అనంతరం మహిళా దినోత్సవ సందర్భంగా మంత్రి సీతక్క కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేష్,డిడబ్ల్యుఓ శిరీష, జిల్లాలోని వివిధ శాఖల మహిళా ఉద్యోగులు,టిజిఓ, టిఎన్జీఓస్ యూనియన్ జిల్లా సభ్యులు తదితరులు పాల్గొన్నారు. 24

## దేవాదుల కాలువ నీళ్లు అందక ఎండిపోయిన వరి మొక్కజొన్న పంటలు..

**- ప్రతి ఒక్కరైతుకు ప్రభుత్వం న్యాయం చేయాలి..**
**- జిల్లా రైతు సంఘం ప్రధాన కార్యదర్శి ఉట్కూరి రాములు...**

**ఎల్కతుర్తి మార్చి 9 ( ప్రజా జ్యోతి) :** హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం గోపాల్ పూర్ గ్రామంలో కర్ర రాజు వరి 1.00 ఎకరం రుద్రారపు బాబు మొక్కజొన్న 2.20 జూపాక రవీందర్ 2.00 ఎకరాలు ఎండిపోయిన పంటలను ప రి శీ లిం చి న హనుమకొండ జిల్లా రైతు సంఘం ప్రధాన కార్యదర్శి ఊట్కూరి రాములు మాట్లాడుతూ. ఆరుగాలం శ్రమించి పెట్టుబడి పెట్టి ఒక ఎకరానికి దాదాపు 30 వెయ్యిలు చొప్పున పెట్టి తీరా నోట్లకి వచ్చేసరికి వరి మొక్కజొన్న పంటలు ఎండిపోతున్నాయి ఎండలకు బావి బోర్లలో నీరు అడగండి పోవడం వల్ల పంటలు ఎండిపోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు దేవాదుల కాలువ క్రింద ఉన్న గ్రామాలలో నీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పాలలో పంటలు ఎండిపోయిన రైతులకు సంబంధించిన వ్యవసాయ అధికారుల ద్వారా ఆయా మండలాల్లో గ్రామాల్లో నష్టపోయిన పంటలను పరిశీలించి ప్రతి ఒక్క రైతుకు తగు న్యాయం చేయాలని అలాగే పండించిన పంటలకు పత్తి మిర్చి పసుపు పంటలకు గిట్టుబాటు ధర కల్పించ లని ఆయన ప్రభుత్వాన్ని కోరినాడు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఊట్కూరి రాములు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కర్రె బిక్షపతి జూపాక యాకూబ్ సాంబమూర్తి సదానందం తదితరులు పాల్గొన్నారు.





## ఇన్స్పైర్ లో తాటికొండ ఉన్నత పాఠశాలకు అవార్డుల పంట





**స్టేషన్ ఘనపూర్ ప్రతినిధి, మార్చి 09 ( ప్రజాజ్యోతి ):**
ప్రతీ ఏటా భారత ప్రభుత్వం సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా అందించే ఇన్స్పైర్ అవార్డు లలో 2024-25 సంవత్సరానికి గాను జనగాం జిల్లా స్టేషన్ ఘనపూర్ మండలానికి చెందిన తాటికొండ ఉన్నత పాఠశాల నుండి ముగ్గురు విద్యార్థులు బురుగు రాజు, నారబోయిన శ్రీమాన్, పూల జశ్వంత్ కుమార్ లు ఎంపికయ్యారు. ఇన్స్పైర్ అవార్డుల కు ఎంపికైన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు లింగమూర్తి , అమ్మ ఆదర్శ కమిటీ ఛైర్పర్సన్ (ఎ ఎ పి సీ)బేతి మంజుల రెడ్డి, గైడ్ టీచర్లు మురళీ, అనసూయ, శ్రీనివాస్, రవీందర్ లను అభినందించారు. ఉపాధ్యాయులు పి ఆర్ టి యు టి ఎస్ ఘనపూర్ స్టేషన్ మండల అధ్యక్షులు పీడీ గిరెడ్డి ప్రమోద్ రెడ్డి, రంజిత్ కుమార్, రుద్ర, రుద్రమదేవి, శ్రీనివాస్, సలావుద్దీన్, వీరబ్రహ్మం,క్రూపమ్మ, జగదీశ్ తదితరులు పాల్గొన్నారు.

## పొదెం వీరయ్యకు మంత్రి పదవి ఇవ్వాలి

**- ఆదివాసి సేన మండల అధ్యక్షులు పోలేబోయిన ఆదినారాయణ**



**మంగపేట, మార్చి 09 (ప్రజాజ్యోతి).**
మాజీ ఎమ్మెల్యే, భద్రాద్రి కొత్తగూడెం కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పొదెం వీరయ్యకు మంత్రి పదవి ఇవ్వాలని ఆదివాసి సేన మండల అధ్యక్షులు పోలేబోయిన ఆదినారాయణ కోరారు. ఆదివారం స్థానిక విలేకరులతో పోలేబోయిన ఆదినారాయణ మాట్లాడుతూ పార్టీనే నమ్ముకుని, పార్టీని అంటిపెట్టుకుని, పార్టీ బలోపేతం కోసం నిరంతరం కృషి చేస్తున్న పోదెం వీరయ్యకు ఎమ్మెల్యేల కోటలో ఎమ్మెల్సీ పదవి ఇచ్చి మంత్రిని చేయాలని కోరారు.

## రామాలయం బంగ్లాలో ఘనంగా సుదర్శన హెూమం

**- భక్తులకు మహా అన్నదానం**



**మరిపెడ,మార్చి09(ప్రజాజ్యోతి)**
మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని శ్రీ సీతారామాంజనేయస్వామి దేవస్థానం మరిపెడ బంగ్లాలో స్వామివారి జన్మ నక్షత్రం(పునర్వసు నక్షత్రం) సందర్భంగా శుక్రవారం సుదర్శన హెూమం నిర్వహించారు. ముందుగా ఆలయ అర్చకులు సుదర్శన్ బట్టార్ ఆధ్వర్యంలో పంచామృతాలతో స్వామివారికి అభి షేకం,అర్చలు చేశారు. సకల జీవకోటి సుభిక్షంగా ఉండాలని,సకాలంలో వర్షాలు కురవాలని చేపట్టిన పూజా కార్యక్రమాలకు భక్తజనం తరలివచ్చి అత్యంత భక్తి ప్రవత్తులతో పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం భక్తు లకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇంచార్జ్,మాజీ ఉప సర్పంచ్ గంట్ల రంగారెడ్డి, సెక్రెటరీ,కోశాధికారి ఉల్లి శ్రీనివాస్,వెంపటి వెంకటేశ్వర్లు, బోడ రూప్ల నాయక్, కొంపెల్లి వేణుగోపాల్ రెడ్డి, గ్రరైపల్లి సత్యనారాయణ, గూడూరు నాగేశ్వర్ రావు,గర్రెపల్లి జానకి రాములు,పువ్వాడ నరసయ్య,వంగవీటి భద్రయ్య సంక నాగయ్య భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# నేటినుండి తొర్రూరులో జాతీయస్థాయి నాటక పోటీలు




**తొర్రూరు, మార్చి,9(ప్రజాజ్యోతి):**
చైతన్య కళా సమాఖ్య గత 40 సంవత్సరాలుగా తొర్రూరు పట్టణంలో నాటకోత్సవాలను నిర్వహిస్తూ ఈ సంవత్సరం 13వ జాతీయ స్థాయి తెలుగు ఆహ్వానిత నాటక పోటీలను సోమవారం నుండి మార్చి 10, 11, 12, 13, 14 తేదీలలో ఐదురోజుల పాటు నిర్వహిస్తున్నామని, రంగస్థలం మరుగున పడిపోతున్నటువంటి ఈ కాలంలో చైతన్య కళా సమాఖ్య ఈ నాటుకోత్సవాలని తెలంగాణ రాష్ట్ర భాషా, సాంస్కృతిక శాఖ, చలనచిత్ర,టీవీ, రంగస్థలం అభివృద్ధి సంస్థ మరియు తొర్రూరు వ్యాపార, వాణిజ్య రంగాల సౌజన్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, ఉమ్మడి తెలుగు రాష్ట్రాల నుండి కళాకారులు, కళా సంస్థలు మంచి ఇతివృత్తమైన నాటక ప్రదర్శనలు ఇవ్వడానికి విచ్చేస్తున్నాం"ని సంస్థ అధ్యక్ష కార్యదర్శులు మన్నూరు ఉమా, సుంకరనేని పినాకపాణి, సంస్థ వర్కింగ్ ప్రెసిడెంట్, అసోసియేట్ ప్రెసిడెంట్ జినుగ సురేందర్ రెడ్డి, మంగళపల్లి శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి తొర్రూర్ మరియు పరిసర గ్రామ ప్రాంతాల్లో ఉన్నటువ ంటి ప్రేక్షకులు, కళాభిమానులు అందరూ పాల్గొని నాటకోత్సవాలను జయప్రదం చేయవలసి ందిగా ఈ ప్రకటనలో కోరారు.

## గిరిజన బాలికల వసతి గృహానికి శంకుస్థాపన చేసిన ఏమ్మెల్యే దొంతి

**- బాలికల విధ్యాభివృద్ధికి కృషి చేస్తా: ఎమ్మెల్యే దొంతి**



**నర్సంపేట, మార్చి9,ప్రజాజ్యోతి**
నర్సంపేట పట్టణంలోని ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలికల వసతి గృహా ప్రాంగణంలో నూతన భవన నిర్మాణానికి నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి శంకుస్థాపన చేసి అభివృద్ధి పనులను ప్రారంభించడం జరిగింది ఈ సందర్భంగా శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ గిరిజన బాలికల వసతి కోసం 1.57 కోటి యాభై ఏడు లక్షల రూపాయలతో విద్యార్థినులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చదువుకోవడానికి అన్ని సౌకర్యాలతో కూడిన అదునాతన భవనం నిర్మించబోతున్నామని విద్యార్థినుల చదువు కోసం అన్ని రకాల సహాయ సహకారాలు అందించి వారి విద్యాభివృద్ధికి తొడ్పడతానన్నారు బాలికలు మంచిగా చదువుకొని ఉన్నత స్థానంలో ఉండాలని అన్నారు పాఠశాల వంటశాల, భోజనశాల, పరిసర ప్రాంతాలను పరిశీలించి పరిశుభ్రంగా ఉంచాలని అన్నారు కోతుల బెడద లేకుండా ఉండటానికి హాస్టల్లో ఐరన్ గ్రిల్స్ ఏర్పాటు చేయాలనీ సూచించారు ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు మాజీ ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## మహిళలు తమ హక్కుల కోసం పోరాటాలు నిర్వహించాలి

**- సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి చిట్యాల సోమన్న**



**పాలకుర్తి మార్చి,9 (ప్రజాజ్యోతి):**
ప్రపంచవ్యాప్తంగా మహిళలు తమ హక్కుల కోసం పోరాటంతో పనికి సమాన వేతనలకు మహిళల హక్కుల కోసం పోరాటాలు నిర్వహించాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి చిట్యాల సోమన్న తెలిపారు. ఆదివారం నియోజకవర్గ కేంద్రంలో మహిళా కార్మికుల సమావేశం నిర్వహించిన అనంతరం సోమన్న మాట్లాడుతూ యుగాలు, తరాలు మారిన ఇప్పటికీ అనేక ప్రాంతా ల్లో మహిళలు వివక్షతకు గురవుతున్నారని తెలిపారు. మహిళల వీరనారి మణులైన మల్లు స్వరాజ్యం, చిట్యాల ఐలమ్మల పోరాట స్ఫూర్తితో ఉద్యమించాలని. మహిళలు, పిల్లలపై హింస ఆందోళన కలిగించే స్థాయికి వెళ్ళింది అన్నారు. ఆధునిక కాలంలో మహిళలు మళ్లీ బానిసత్వంలోకి నెట్టు వేయబడుతున్నారని, వరకట్న వేధింపులు, అత్యాచారాలు, సమాన పనికి సమాన వేతనం లేదని, రాబోయే రోజుల్లో మహిళలు తమ హక్కుల కోసం దోపిడి రహిత సమాజం కోసం ఉద్యమించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో లక్ష్మి, పుష్ప, ఉపేంద్ర, ఎల్లమ్మ, లక్ష్మి, సుశీల, లక్ష్మి, ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలి

**-సిపిఐ పార్టీ జనగామ జిల్లా సహాయ కార్యదర్శి ఆది సాయన్న**



**రఘునాథపల్లి, మార్చి 9( ప్రజాజ్యోత)**
కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని లేనిపక్షంలో ప్రజా పోరాటాలను ఉధృతం చేస్తామని సిపిఐ పార్టీ జనగామ జిల్లా సహాయ కార్యదర్శి ఆది సాయన్న హెచ్చరించారు. ఆదివారం రఘునాథపల్లి మండలంలోని బానాజీ పేట గ్రామంలో ఏర్పాటు చేసిన మహాసభలో ఆది సాయన్న ముఖ్య అతిథిగా పాల్గొని సిపిఐ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. సంస్థగతంగా పార్టీ బలోపేతం కొరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అయన అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఐ పార్టీ తరఫున పోటీ చేసేందుకు రంగం సిద్ధం చేసుకోవాలని అయన చెప్పడం జరిగింది. కార్మికులకు,కర్షకులకు ఏ కష్టం వచ్చినా సిపిఐ పార్టీ వారికి వెన్నుదన్నుగా ఉంటుందన్నారు. అదేవిధంగా యాసంగి సీజన్లో వరి పంట వేసిన రైతులకు సాగునీరు అందక పంటలు ఎండిపోతున్నాయని వెంటనే దేవాదుల కాలువ ద్వారా సాగునీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలని ఆయన కోరారు. ఈ మధ్యకాలంలో రైతులకు విద్యుత్ సరఫరాలో తీవ్ర అంతరాయం ఏర్పడటం పట్ల అయన మండిపడ్డారు. అధికారు లు విద్యుత్ అంతరాయం కలగకుండా చర్యలు చేపట్టాలని అయన డిమాండ్ చేశారు. పొగాకు రైతుకు పండించిన పంటకు సరైన ధర లేక దళారుల వల్ల పొగాకు రైతులు నష్టపోతు న్నారని అయన వాపోయారు. పొగాకు రైతులకు మద్దతు ధర అందేలా అధికారులు చర్యలు తీసుకోని రైతులు నష్టపోకుండా చూడాలని అయన కోరడం జరిగింది. అనంతరం బానాజీ పేట గ్రామంలో సిపిఐ పార్టీ నూతన కమిటీని ఎన్నుకోగా సిపిఐ పార్టీ కార్యదర్శిగా ముప్పిడి ఎల్లయ్య, సహాయ కార్యదర్శిగా ఉడుగుల జయమ్మను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ మండల కార్యదర్శి కావటి యాదగిరి, శాడ ఎల్లయ్య,శాడ పార్వతమ్మ,కుమారస్వామి, నర్సయ్య,వెంకన్న, ఎల్లయ్య, చాట్ల లక్ష్మీ నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం



**గణపురంమార్చి, 9(ప్రజాజ్యోతి):**
గణపురం మండలంలోని కొండాపూర్ ఉన్నత పాఠశాలలో 2013- 14 పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు తాము చదువుకున్న రోజుల్లో ని జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. తమ కుటుంబ నేపథ్యాలను ఒకరికొకరు పరిచయం చేసుకొన్నారు. కార్యక్రమం అనంతరం తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులు మార్త, వెంకటరమణయ్య వెంకటస్వామి, సులోచన, సునీత,ఉమా రాణి సురేందర్ లను శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలోపూర్వ విద్యార్థులు వేముల కార్తీక్ తోట రాకేష్ మడికొండ రజినీకాంత్ పిడిశెట్టి శ్రీకాంత్ గుండ్ల కార్తీక్ ఎలుకపెల్లి ప్రవీణ్ మంద కళ్యాణ్ నోముల ప్రశాంత్ ఉప్పునుతుల పవన్ భయ్యా శ్రావణ్ మామిడి నాగరాజుతోట అపర్ణ భానోత్ పావని గజ్జి సంధ్య ప్రవళిక సారిక మౌనిక తదితరులు పాల్గొన్నారు. 11,సంవత్సరాలు... నిండిన సందర్భంగా కలుసుకోవడం జరిగింది.

## మహిళా సంఘాల అభివృద్ధికి కృషి

**-భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**



**గణపురంమార్చి, 9(ప్రజాజ్యోతి):**
గణపురం: మహిళా సంఘాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఆదివారం మండలంలోని చెల్పూర్ మేజర్ గ్రామంలో మీసేవ కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన మొత్తం 64 మంది కల్యాణలక్ష్మి, షాదీముబారక్ లబ్దిదారులకు రూ. 64,7,424 విలువైన చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని అన్ని వర్గాలకు కాంగ్రెస్ పార్టీ సమన్యాయం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ మధురకవి సత్యనారాయణ స్వామి,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రేపాక రాజేందర్ పిఎసిఎస్ చైర్మన్ గండ్ర సత్యనారాయణ రెడ్డి, మాజీ ఎంపీపీ కావటి రజిత రవిందర్ పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొని వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే యశస్విని, ఝాన్సీ రెడ్డి.



**రాయపర్తి, మార్చి, 9(ప్రజాజ్యోతి):**
సూర్యాపేట జిల్లా డీ.సీ.సీ అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ కూతురి వివాహం ఆదివారం తొర్రూర్ యూత్ మండల అధ్యక్షులు పయ్యావుల ప్రవీణ్ యాదవ్ తో సూర్యాపేట జిల్లా కేంద్రంలోని బాలాజీ గార్డెన్లో జరగగా వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి, నియోజకవర్గం ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి. యశస్విని ఝాన్సి రెడ్డి వెంట మాజీ టీ.పీ.సీ.సీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బొమ్మెర కళ్యాణ్ గౌడ్,మాజీ మండల పార్టీ అధ్యక్షుడు చెవిటి సుధాకర్,నియోజకవర్గ నాయకులు పాల్గొన్నారు.

## యంసిపిఐ(యు)వ్యవస్థాపక నేత మద్దికాయల ఓంకార్ శతజయంతి వార్షికోత్సవాలను జయప్రదం చేయండి

**-యంసిపిఐ(యు)రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి**




**సంగెం,మార్చి09,(ప్రజాజ్యోతి):**
వరంగల్ జిల్లా మచ్చాపూర్ లో ఉన్న యంసిపిఐ(యు) వ్యవస్థాపక నేత అమరజీవి కామ్రేడ్ మద్దికాయల ఓంకార్ శతజయంతి వార్షికోత్సవాలు బుధవారం రోజున ప్రారంభమై మే 12 వరకు నిర్వహిస్తున్నట్లు యంసిపిఐ(యు)తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి అన్నారు. ఆదివారం రోజున యంసిపిఐ(యు) వరంగల్ డివిజన్ పార్టీ సభ్యుల జనరల్ బాడీ సమావేశం సంగెం మండలంలొని వంజరపెల్లి గ్రామంలో పార్టీ సీనియర్ డివిజన్ నాయకులు కామ్రేడ్ బండి బుచ్చయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన యంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి మాట్లాడుతూ..భూమి భుక్తి విముక్తి కోసం సాగిన మహత్తర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు యంసిపిఐ(యు) వ్యవస్థాపక నేత అసెంబ్లీ టైగర్ కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ అని అన్నారు .1926 సంవత్సరం లో మే 12వ తేదీన నేటి సూర్యాపేట జిల్లా ఏపూరు గ్రామంలో జన్మించారని,వారు జన్మించి వంద సంవత్సరాలు అవుతున్నా సందర్భంగా యంసిపిఐ (యు) తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా మే 12 నుంచి శతజయంతి వార్షికోత్సవాలు మచ్చాపూర్ స్తూపం వద్ద ప్రారంభం అయి సంవత్సరం మొత్తం సాగుతాయి అని అన్నారు. ఈ సంవత్సరం కాలం అమరజీవి కామ్రేడ్ ఓంకార్ ప్రజల కోసం చేసిన అనేక పోరాటాల ఘట్టాలను ప్రజలకు వివరించి దోపిడీ పాలకవర్గంకు వ్యతిరేకంగా,మనిషిని,మనిషి దోపిడీ చేసే ఈ వ్యవస్థను మార్చే ప్రజా సమరశీల పోరాటాల నిర్వహణకు యంసిపిఐ(యు) శ్రేణులు పూనుకోవాలి అని పిలుపునిచ్చారు. మే12 వ తేదీన యంసిపిఐ(యు) రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో మచ్చా పూర్ స్తూపం వద్ద జరిగే శతజయంతి సభకు ప్రజలు పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా యంసిపిఐ (యు)రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కామ్రేడ్ వల్లెపు ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ..దేశంలో యంసిపిఐ(యు)ఏర్పడి 41 సంవత్సరాలు అవుతున్నదని ఈ సమయంలో పార్టీ అనేక నిర్బంధాలు కేసులు,జైలు జీవితాన్ని ఎదుర్కొంటునే ఆణిముత్యాలు లాంటి 150 మందికి పైగా ముఖ్య నాయకులు కార్యకర్తలు హత్యలకు గురయ్యారని రక్త తర్పణంతో ఏర్పడ్డ నీతి నిజాయితీ పార్టీ యంసిపిఐ(యు) అని,దీని నాయకులు కామ్రేడ్స్ ఓంకార్,బి యన్,సోమ రాజన్న, పోగుల ఆగయ్య,పోలం గోపాల్ రెడ్డి అవుతారు తప్ప మరెవరో కారని కార్యకర్తలు అందరూ యంసిపిఐ(యు) పార్టీ నిర్మాణంను బలపరచుకోవాలని అన్నారు. ఈ జనరల్ బాడీ సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గోనె కుమారస్వామి,ములుగు జిల్లా కార్యదర్శి గుండెబోయిన చంద్రయ్య,పార్టీ జిల్లా,డివిజన్ నాయకులు యండి ఇస్మాయిల్,బత్తిని కుమార స్వామి,గూడ సురేష్,సోమిడి రవి,దండు ఆదినారాయణ,జిన్న కనుకయ్య,తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల దాహార్తి తీర్చేందుకు చలివేంద్రాలు దోహద పడుతుంది

**- ఎస్సై పవన్ కుమార్ ఎం వి ఐ గంట రవీందర్**

**పాలకురి మార్చి09,(ప్రజాజ్యోతి):**
వేసవిలో ప్రజల దాహార్తి తీర్చేందుకు చలివేంద్రాలు దోహదపడ తాయని ఎస్సై దూలం పవన్ కుమార్ తెలిపారు. మహాత్మా హెల్పింగ్ హాండ్స్ వ్యవస్థాపకులు గంటా రవీందర్ ఆధ్వర్యంలో ఆదివారం మండల కేంద్రంలోని బస్టాండ్ లో ప్రయాణికుల సౌకర్యార్థం చలివేంద్రంను స్వచ్ఛంద సంస్థ ప్రతినిది కంట రవీందర్, మహిళా కమీషన్ సభ్యురాలు చిట్యాల శ్వేత, పవన్ కుమార్ ఎస్సై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామాజిక బాధ్యతతో స్వచ్ఛంద సంస్థలు సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. వేసవి తాపం నుంచి ప్రజలకు ఉపశమనానికి చల్లటి నీళ్లు అందిం చేందుకు మహాత్మా హెల్పింగ్ హాండ్స్ చొరవ చూపడం ప్రశంసనీయమన్నారు. రాజీవ్ చౌరస్తాలో బస్సులు నిలపడం వల్ల ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయని గ్రహించి పోలీస్ శాఖ, ఆర్టీసీ సంస్థల సమన్వయంతో బస్టాండ్ లో బస్సులు నిలిపేలా చర్యలు తీసుకున్నామన్నారు. ప్రయాణికు ల రద్దీని గమనించి దాహార్తి తీర్చేందుకు స్వచ్ఛంద సంస్థలు చలివేంద్రం ఏర్పాటు చేయడం ఆహ్వానించదగిందన్నారు. ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతతో వ్యవహరించడం అవసరమని తెలిపారు. మహాత్మ హెల్పింగ్ హాండ్స్ సేవా కార్యక్రమాల పరంపర నిర్విరామంగా కొనసాగడం అభినందనీ యమ న్నారు. కార్యక్రమంలో ఎంఈఓ పోతుగంటి నర్స య్య, రెండో ఎస్సై మేకల లింగా రెడ్డి, హెల్పింగ్ హ్యాండ్స్ సభ్యులు ఎడవెల్లి సోము, ఎలుమకంటి సందీప్, వనం నరేష్, శీల లింగయ్య, కూనబోయిన కుమారస్వామి, కానిస్టేబుల్ రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## మాజీ మంత్రి ఎర్రబెల్లిని, విమర్శించే స్థాయి కాంగ్రెస్ నాయకులకు లేదు



**పాలకుర్తి మార్చి09,(ప్రజాజ్యోతి):**
నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ను విమర్శించే స్థాయి కాంగ్రెస్ నాయకులకు లేదని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పసునూరి నవీన్ కుమార్ ఉన్నారు. మండల కేంద్రంలోని ఆదివారం సోమేశ్వర ఫంక్షన్ హాల్ లో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పసునూరు నవీన్ అధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా వారు మాట్లా డారు నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ను కాంగ్రెస్ నాయకులు చేసిన అనుచిత వాక్యాలను ఖండిస్తున్నామని తెలిపారు. పంటలు ఎండి పోతున్న పట్టించుకోలేని వారు దయాకర్ రావు విమర్శించడం అర్థరహితమన్నారు. మహిళ ఎమ్మెల్యేగా ఉండి మహిళా దినోత్సవాన్ని జరుపుకోలేని దుస్థితి కాంగ్రెస్ పార్టీదాన్నారు. దమ్ముంటే 14 నెలల్లో మీరు చేసిన అభివృద్ధిపై చర్చకు రావాలని సవాలు చేశారు. వచ్చే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన గుణ పాఠం చెబుతారన్నారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి, తోరూర్ దేవరపుల, కొడకడ్ల, పెద్ద వంగర,,మాజీ జెడ్పిటిసిలు పుస్కూరి శ్రీనివాసరావు, శ్రీనివాస్, దేవరుప్పుల కొడకండ్ల, పెద్ద వంగర, తొర్రూరు మండలాల అధ్యక్షులు, తీగల దయాకర్ గౌడ్, సింధే రామోజీ, రంగు కుమార్, జిల్లా నాయకులు బబ్బూరి శ్రీకాంత్ గౌడ్, ధరావత్ రామ్ సింగ్, చింత రవి, మాజీ జిసిసి చైర్మన్ ధరావత్ గాంధీ నాయక్, నాయకులు బొబ్బల అశోక్ రెడ్డి, విద్యార్థి నాయకులు రాజేష్ నాయక్, పాలకుర్తి మండల ప్రధాన కార్యదర్శి మాచర్ల ఎల్లయ్య, పట్టణ కార్యదర్శి ఎడవల్లి కృష్ణ, మహేందర్ నాయక్, నియోజకవర్గ ముఖ్య నాయకులు, తదితరులు, పాల్గొన్నారు.

# నిజాయితీ అధికారికి..! పోలీసుల పట్టాభిషేకం..

**- వరంగల్‌లో పని చేయడం సంతృప్తినిచ్చింది**

**- అంబర్ కిషోర్ ఝూ వెల్లడి**





**హనుమకొండ జిల్లా ప్రతినిధి మార్చి 9 ప్రజా జ్యోతి న్యూస్**

వరంగల్ పోలీస్ ఎవర్ విక్టోరియస్‌ని, ఇక్కడ పనిచేయడం సంతృప్తినిచ్చిందని బదిలీపై వెళ్ళుతున్న పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ తెలిపారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వుల మేరకు రామగుండం పోలీస్ కమిషనరేట్‌కు బదిలీ పై వెళుతున్న అంబర్ కిషోర్ ఝూతో పాటు, సిఐడి ఎస్పీగా బదిలీ అయిన ఈస్ట్‌జోన్ డిసిపి రవీందర్‌ను వరంగల్ పోలీస్ కమిషనరేట్ పోలీస్ అధికారులు ఆదివారం ఘనంగా సత్కరించారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు, బదిలీపై వెళుతున్న అంబర్ కిషోర్ ఝూతో పాటు డిసిపి రవీందర్‌లను పుష్పాగుచ్చాలు అందజేసి జ్ఞాపికలను అందజేసారు. ఈ సందర్భం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ మాట్లాడుతూ వరంగల్ జిల్లాతో ఆరు సంవత్సరాల అనుబంధం వుందని, ఒఎస్డీగాను, ఎస్పీగా ఇక్కడే పనిచేయడంతో పోలీస్ కమిషనర్‌గా కుడా వరంగల్‌లో పనిచేయడం చాలా సంతోషాన్ని కలిగించిందని. నేరస్థులను పట్టుకోవడం వరంగల్ పోలీసులు దిట్టయని, ఎలాంటి పని అయిన దానిని విజయవంతంగా పూర్తి చేయడంలో వరంగల్ పోలీసుల ప్రత్యేకతని, రాణిరుద్రమ దేవి పాలించిన ఈ నెలపై పనిచేసినందుకు నేను గర్వపడుతున్నాని పోలీస్ కమిషనర్ తెలిపారు. డిసిపి రవీందర్ మాట్లాడుతూ ఈస్ట్‌జోన్ డిసిపిగా పనిచేయడం సంతృప్తి కలిగించిందని, ఇక్కడి అధికారులు, సిబ్బంది సమన్వయంతో చెయడం ఇక్కడి పోలీసుల ప్రత్యేకతని డిసిపి తెలిపారు. పూల వాహనంలో అంబర్ కిషోర్ కు ఘనంగా వీడ్కోలు బదిలీపై వెళ్ళుతున్న పోలీస్ కమిషనర్ కమిషనర్ అంబర్ కిషోర్‌ను సుందరంగా పూలతో అలంకరించిన పోలీస్ వాహనాన్ని డిసిపి స్థాయి నుండి కానిస్టేబుల్ వరకు త్రాడుతో వాహనాన్ని లాగుతూ గౌరవంగా వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమములో డిసిపిలు షేక్ సలీమా, రాజమపేంద్రనాయక్, అంకిత్‌కుమార్, ఏఎస్పీ చ్కైతన్య, అదనపు డిసిపిలు రవి, సురేష్‌కుమార్‌తో పాటు, ఏసిపిలు, ఇన్స్‌స్పెక్టర్లు, ఆర్. ఐలు, ఎస్. ఐలు, ఆర్. ఎస్. ఐలు ఇతర పోలీస్ మరియు పరిపాలన విభాగం సిబ్బంది పాల్గోన్నారు.



## యువత చెడు వ్యసనాలకు బానిస కావద్దు ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలి



**భీమదేవరపల్లి, మార్చి 9 ప్రజా జ్యోతి...:** యువత చెడు వ్యసనాలకు బానిస కావద్దని, తమ ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని వంగర ఎస్సై దివ్య పిలుపునిచ్చారు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం వంగర గ్రామ పంచాయతీ పరిధిలోని కరీంబాద్‌లో శనివారం రాత్రి జాగృతి పోలీస్ కళాజాత నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గంజాయి, డ్రగ్స్ , గుట్కా తదితర మత్తు పదార్థాల వల్ల యువత తమ జీవితాలను నాశనం చేసుకుంటుందని వివరించారు. ఎవరైనా గంజాయి సేవించిన, గుట్కా అమ్మిన 8712584473 కు సమాచారం అందించాలని చెప్పారు. నేటి రోజుల్లో సైబర్ క్రైమ్స్ బాగా జరుగుతున్నాయని, వాటిపట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎవరైనా సైబర్ క్రైమ్ బాధితులు ఉంటే వెంటనే 1930 హెల్ప్ లైన్ నెంబర్‌కు కాల్ చేయాలన్నారు. అనంతరం డయల్ 100, బాల్య వివాహాల నిర్మూలన, రోడ్డు ప్రమాదాలు, విద్యా ప్రాధాన్యత, వృద్ధాప్యంలో తల్లిదండ్రుల సంక్షేమం తదితర సామాజిక అంశాలపై కళాకారులు తమ ఆటపాటలు, నాటకాల ద్వారా ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కళాజాత బృందం నాగమణి, విలియం వెంకటేశ్వర్లు, రత్నయ్య, పూల్ సింగ్, శ్రీనివాస్, విక్రం రాజు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఎస్సారెస్పీ కేనాల్ చుట్టు భారీ రక్షణ వలయాలు (భారీకేడ్లు)ఏర్పాటు చేయాలి

**సంగెం,మార్చి09(ప్రజాజ్యోతి):**



మండలంలోని తీగ రాజుపల్లి గ్రామంలో ఉన్న ఎస్సారెస్పీ ప్రధాన కాలువ పై భారీ రక్షణ వలయాలు ఏర్పాటు చేయాలని, ఎస్సా రెస్పీ ఆర్ అండ్ బి అధి కారు లను, ప్రజా ప్రతినిధులను పాషా కోరారు. ఈ సంద ర్భం గా పాషా మాట్లాడు తూ.. వరంగల్ జిల్లా కేంద్రం నుండి నెక్కొండ, పర్వతగిరి మండల కేంద్రా లకు వెళ్లాలంటే వయా తీగరాజుపల్లి మీదుగా వేరు వేరు రూట్లలో వెళ్లవలసి ఉంటుందని, తీగరాజుపల్లిలో ఉన్న ఎస్సారెస్పీ ప్రధాన కాలువల పై ఆర్ అండ్ బి రోడ్ల వలన ప్రతి సంవత్సరము భారీ ప్రమాదాలు జరుగుతున్నాయని, 2021 సంవత్సరం, శనివారం జరిగిన రెండు ప్రమాదాలు మాత్రం వారి వారి బంధుమిత్రులు ,స్థానికులు, ప్రయాణికులు శోకసముద్రంలో మునిగిపోయారని తెలిపారు. ఇలాంటి ప్రమాదాలు భవిష్యత్తులో జరగకుండా ఉండడానికి రెండు రూట్లలో ప్రమాదాలు జరుగు స్థలాలను గుర్తించి సంబంధిత అధికా రులు, ప్రజా ప్రతినిధులు భారీ రక్షణ వలయాలు ఏర్పాటు చేయాలని ఎండి పాషా కోరారు.